



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 20 మార్చి 2026 | 10 పేజీలు




# బీఆర్ఎస్ - కాంగ్రెస్ మధ్య లోపాయికారీ ఒప్పందం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- కాంగ్రెస్ సీనియర్లను లక్ష్యంగా చేసుకున్న సీఎం వ్యాఖ్యలపై విమర్శలు
- రైతు భరోసా బకాయిలు, వందేమాతరం అంశంపై ప్రభుత్వంనీ నిలదీత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ - కాంగ్రెస్ మధ్య లోపాయికారీ ఒప్పందంతో ముందుకు వెళ్తున్నాయనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. గురువారం కరీంనగర్‌లో ఆయన ఉగాది పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో (మిగతా 8లో)

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

8లో



## యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో

# మరో ముగ్గురు అరెస్టు

**సూర్య కోరుట్ల**

కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ఇప్పటికే భర్తను అరెస్టు చేసిన పోలీసులు, తాజాగా మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. మూడురోజుల క్రితం వరకట్న వేధింపుల కారణంగా వైష్ణవిని దారుణంగా హత్య చేసిన



భర్త హరిబాబును పోలీసులు ముందుగానే అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. తాజాగా ఈ హత్యలో సహకరించిన కుటుంబ సభ్యుల పై కూడా పోలీసులు చర్యలు తీసుకున్నారు. హరిబాబు తల్లి చిత్తారి లక్ష్మి, సోదరులు చిత్తారి ఆనంద్, చిత్తారి అశోక్‌లను పోలీ సులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మెట్‌పల్లి డీఎస్పీ రాములు వెల్లడించారు. కేసును అన్ని కోణాల్లో లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.




## పెద్దపల్లి ఎమ్మెల్యే

# విజయరమణారావుకు కీలక పదవి..

- ప్రభుత్వ విప్‌గా నియామకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావుకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవి దక్కింది. ఆయన్ను ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ గురువారం సాయంత్రం ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి కి అత్యంత నమ్మకస్తు డైన, క్రియాశీలక నేతగా గుర్తింపు పొందిన విజయరమణా రావుకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో పాటు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలను ప్రభుత్వం ఎంపిక చేసింది. శాసనమండలికి బల్మూరి వెంకట్ తోపాటు అద్దంకి దయాకర్ ను నియమించింది. శాసనసభలో ప్రభుత్వ ఎజెండాను అమలు చేయడంలో, సభ్యులను సమన్వయం చేయడంలో విప్‌ల పాత్ర అత్యంత కీలకం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన విజయరమణారావుకు ఈ పదవి దక్కడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో మైలురాయిగా (మిగతా 8లో)



# కొండగట్టు ఆలయ ఈవోగా ఎస్ అంజనా రెడ్డి

**సూర్య మల్యాల**

హైదరాబాద్ కమిషనర్ దేవదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఈవోగా ఎస్ అంజనా రెడ్డి గురువారం ఈవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు అంతకుముందు ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు ఆయనకు ఆల అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు .బాధ్యతలు చేపట్టిన ఎస్ అంజనా రెడ్డి కి ఆలయ అధికారు సిబ్బంది స్వాగతం పలికి పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- కొండగట్టులో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కొండ గట్టు ఆంజనేయ స్వామి వారిని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అంజన్న సన్నిధిలో పండితులు చెప్పిన శ్రీ పరాభవ నామ నూతన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలోని సర్పంచులు వివిధ పాలకవర్గాల నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్న ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

**- జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మున్నూరు కాపులు ఐకమత్యంతోనే అన్ని రంగాల్లో రానించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో గురువారం మున్నూరు కాపు వర్తక సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్, కార్యదర్శి జంగిలి రవి ఆధ్వర్యంలో పరాభవ నామ ఉగాది సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, బూరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావసంతా సురేష్, మున్నూరు కాపు సంఘము రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్, తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొద్నాల రాజ శేఖర్, గౌరవ సలహాదారు బండారి రాజ్ కుమార్, టి.జి.వో. జిల్లా అధ్యక్షులు కందుకూరి రవి బాబు, బి.జె.పి. నాయకుడు పుప్పాల శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు అనిత గంగాదర్, కూతురు రాజేష్, పిట్ట ధర్మరాజు, చీటీ లక్ష్మి నారాయణ, కూతురు శేఖర్, జర్నలిస్ట్ వంగల రమేష్,అత్తినేని శ్రీనివాస్, అడప గంగారామ్,హరి కిరణ్, చిట్ల రవీందర్, పాము సత్యం, జంగిలి మల్లికార్జున్, అరిగెల అశోక్,మాసం రమేష్ బత్తుల శంకర్,కొలగాని మధు సూదన్,తుంగూరి సురేష్,ముస్కె శ్రీనివాస్, చుక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఉగాది ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం తీసుకురావాలి

**- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ కొత్త సంవత్సరం జగిత్యాల ప్రజలందరికీ జీవితాల్లో సుఖశాంతులు, విజయాలు నింపాలని కోరుకుంటూ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రతి ఒక్కరూ గతంలోని అనుభవాలను పాఠాలుగా తీసుకుని కొత్త సంవత్సరాన్ని సానుకూల ఆలోచనలతో ప్రారంభించాలన్నారు. సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఆమె తెలిపారు. జగిత్యాల ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతుందని అన్నారు.నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండాలని, యువత తమ లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి రంగాల్లో ముందుకు సాగాలని ఆమె సూచించారు.ఈ ఉగాది సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలపై దృష్టి సారించాలని, సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి తోడ్పడాలని ఆమె పిలుపునిచ్చారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పరాభవ నామ ఉగాది పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, బూరెలు పంపిణీ చేశారు. జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 20 మంది సీనియర్ సిటిజెన్లకు ఉగాది పురస్కారాలు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే. కృష్ణా రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ల చేతుల మీదుగా అందించి సన్మానించారు.హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ చెడు లక్షణాల ఓటమే పరాభవ నామ సంవత్సర సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావ్, జగిత్యాల క్లబ్ మెంబర్ పుప్పాల నర్సింగా రావు, కొక్కుల నారాయణ,నాయకులు కొయ్యడ సత్యనారాయణ, మానాల కిషన్, సింగం గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌పై అసత్య ఆరోపణలు తగవు

**- కొమిరెడ్డి లింగ రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన చేతికి లక్ష రూపాయల వాచ్ ఉన్నదని బిఆర్ఎస్ నాయకుడు విదేశాల్లో ఉంటూ వాట్సప్ ద్వారా అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదని ఆయన బీసీ నేత అయినందునే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వెంకట్రావు పెట్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తాను ధరించిన వాచ్ లక్ష రూపాయలు విలువ కాదని మీకు కావాలంటే పది వేలు ఇచ్చి తీసుకోవచ్చని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆది శ్రీనివాస్ చెప్పారని బిఆర్ఎస్ నాయకులు అనవసరమైన మాటలు మాని వేములవాడ అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విట్టం పేట సర్పంచ్ ఆరేళ్ల చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు పుప్పాల శంకర్, ఆదర్శ రైతు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏషాల రాజశేఖర్ రెడ్డి, బిల్డర్ కలీం, డబ్బా మధు, అనిల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాంగల పంపిణీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం జగిత్యాల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించి వేద పండితులకు పంచాంగల పంపిణీ నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, నంబి మధు స్వామి, నంబి చిన్ను స్వామి, వాసుదేవ, కస్తూరి శ్రీనివాస్, రేపల్లె హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బంజార రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ధర్మనాయక్ తండా గ్రామ బంజారా రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ పేర్కొన్నారు.బంజారా రైతు సంఘం అధ్యక్షుడుగా భూక్య శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షుడుగా లావుడ్య ప్రవీణ్ నాయక్, కోశాధికారిగా లావుడ్య శేఖర్ నాయక్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా గుగులోత్ రాజేష్ నాయక్, భూక్య గంగాధర్ లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం న్యాయవాది పోస్ట్ కార్డు ఉద్యమం

**- మద్దతు తెలిపిన రెడ్డి మహిళా కిట్టి పార్టీ సభ్యులు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్లాస్టిక్ రహిత సమాజం కోసం జగిత్యాలకు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ప్లాస్టిక్‌ను నివారించేలా చర్యలు చేపట్టాలని అన్ని సంఘాల మద్దతుతో రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ప్లాస్టిక్ నివారణ కోసం పోస్ట్ కార్డులు రాసి పోస్ట్ చేస్తున్నారు. ఇందులో బాగంగా గురువారం జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ రెడ్డి ఫంక్షన్ హాలులో రెడ్డి మహిళ కిట్టి గ్రూప్ సభ్యులు పోస్టల్ కార్డు ద్వారా ప్రభుత్వానికి ప్లాస్టిక్ బ్యాన్ చేయాలని తమ వినతిని తెలియజేశారు.

## ప్రమాదకరంగా ఇండ్ల మధ్యన ట్రాన్స్‌ఫార్మర్

**- భయాందోళనలో స్థానికులు**

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలోని నివాస గృహాల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంగా మారింది. గ్రామ శివారులోని మందోట వద్ద ప్రధాన రహదారికి ఆనుకొని ఇండ్లకు అనుకోని ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ సరైన రక్షణ గోడ లేకపోవడం, భద్రతా సూచనలు లేకపోవడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తున్నాయి. గతంలో చాలాసార్లు ప్రమాదకర మారిన ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని స్థానికులు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో ప్రాంతానికి మార్చుటకు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 20 మార్చి 2026



### గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో

## మొక్కలు నాటిన ప్రణీత, పొన్నం తిరుపతి స్వరూప

**సూర్య, బోయినపల్లి**

పుట్టిన రోజు పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని వారి కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ చిందం రమేష్ జాహ్నవి చిన్న కుమార్తె చిందం ప్రణీత.తమ పెళ్లిరోజు సందర్భంగా మొక్క నాటిన బిఎస్ఎస్ పార్టీ నాయకులు పొన్నం తిరుపతి స్వరూప.మాజీ రాజ్యసభ





సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలో తమ పుట్టిన రోజు పురస్క రించుకొని తమ పెళ్లిరోజు పురస్కరించుకొని ఇరువురి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్నూరుకాపు సంఘం ఆవరణలో మొక్కలు నాటరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం వచ్చింది అంటే చెట్టు విలువ తెలుస్తుంది ఎంత విలువైనది మనకు అర్థమవుతుంది చల్లటి వాతావరణం కానీ వర్షాలు కానీ సరైన సమయంలో కురవాలంటే చెట్లు ఎంతో అవసరం కాబట్టి ఇప్పటి నుండే ఎంత వరకు



వీలు అంటే అంతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రానున్న భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలి కోరుకుంటున్నాము ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ చిందం రమేష్, వార్డ్ మెంబర్ బుర్ర రాజు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్ రెండ్ల వెంకటేష్ చేపూరి మహిపాల్ చిందం తిరుపతి విలాసాగర్ వెంకటేష్ ముధం కమలాకర్ బొడ్డు రమేష్ కట్ట లింగయ్య చిందం శశి , గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవాలయాలో ఉగాది వేడుకలు

**సూర్య, బోయినపల్లి**



ఉగాది వేడుకలు బోయినపల్లి మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ఉదయం నుండి దేవా లయాల్లో అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహిం చారు. షడ్రు చుల సమ్మేళనం ఉగాది పచ్చడి సామూహికంగా తయారుచేసి భక్తులకు పంపిణీ చేశారు. వివిధ గ్రామాల్లో పంచాంగ శ్రవణ కార్య క్రమం నిర్వహించారు. తడగొండ పోచమ్మ ఆలయంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అమ్మవారికి పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో ఉగాది సంబరాలు

**- వృద్ధులకు పచ్చడి పంపిణీ చేసిన నిర్వాహకులు నర్సయ్య గౌడ్**

**సూర్య, గంభీరావుపేట**



మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో ఉగాది సంబరాలు వృద్ధులతో కలిసి నిర్వాహకులు మల్లు గారి నరసయ్య గౌడ్ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. వృద్ధులకు ఉగాది పచ్చడిని, పోలేలు తానే స్వయంగా తయారు చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవారత్న అవార్డు గ్రహీత నిర్వాహకులు నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. వృద్ధుల చివరి మజిలీలో వారికి కావలసిన ఆరోగ్యాన్ని ఆనందాన్ని శాంతిని వారికి కలిగించే బాధ్యత మన పైన ఉందని వృద్ధులు ఎవరు కూడా అభాగ్యులుగా అనాధలుగా ఉండకూడదని ఈ పరాభవ నామ సంవత్సరం వృద్ధుల్లో ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ప్రజలందరికీ హృదయపూర్వక నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగాది పచ్చడికి వేప పువ్వు కరువు

**సూర్య, హుజురాబాద్**

తెలుగువారి ప్రధానమైన పండుగ అయిన ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో తాగే ఉగాది పచ్చడిలో కలిపే వేప పువ్వు కు కరువు ఏర్పడింది. ఉగాది పండుగ రోజున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా షడ్రుచులతో చేసుకునే ఉగాది పచ్చడి ఒకటి కాగా, మరొకటి భక్షాలు. జీవితానికి అర్థాన్ని తెలిపే ఉగాది పచ్చడిలో పులుపు, కారం, చేదు, వగరు, తీపి లాంటి రుచిలు ఉంటాయి. ఉగాది పచ్చడిలో కలిపే ఒక్కొక్క దానికి ఒక్కొక్క అర్థము, ప్రత్యేకత ఉన్నాయి. వేప పువ్వు జీవితంలో చేదును, కష్టాలను తెలిపే సూచికగా ఉప యోగిస్తారు. ఉగాది పండుగ రోజున పచ్చడి చేసుకోవ డానికి వేప పువ్వు ఈసారి కరువుగా మారింది. ఎక్కడో ఒక దగ్గర వేప పువ్వు ఉంటే దానిని మార్కెట్‌లో బంగారం లాగా విక్రయిస్తున్నారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప చెట్లు దర్శన మిచ్చేవి. కానీ గత ఐదు సంవత్సరాలుగా వేప చెట్లకు వింత వ్యాధి రావడంతో ఆకులు, కొమ్మ లు రాలిపోయి వేప చెట్లు ఎండిపోతున్నాయి. హిందువులు వేప చెట్టును దైవ స్వరూపంగా భావిస్తారు. ఔషధ గుణాలున్న వేప చెట్టుకే వింత వ్యాధి రావడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇది కీడుకు సంకేతం అని కొందరు చెప్తుండగా వృక్ష శాస్త్రజ్ఞులు దీనిని ఫంగస్/వైరస్ గా చెప్తున్నారు. ఆక్సిజన్ అందించే ఆరోగ్య ప్రదాయని ఇలాంటి వైరస్‌ల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.



## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని మామిడాలపల్లి గ్రామం లో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొండ శ్రీను (తండ్రి: రాములు) అనే గీత కార్మికుడు రోజువారీ వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తు పై నుండి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. గమ నించిన స్థానికులు వెంటనే శ్రీనును మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సి2 క్వార్టర్స్ ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీలోని సి-2 క్వార్టర్స్ ప్రాంగ ణంలో ఉగాది సందర్భంగా చలివేంద్రంను గురువారం ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ద్వారా రోజూ అక్కడి ప్రాంతంలో సంచరించే ప్రజలు, పోస్టాఫీస్‌కు, బ్యాంకుకు వచ్చే వినియోగదారులు చల్లని తాగునీరు అందిస్తామని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పంచాంగ పఠనం

**సూర్య, బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ పఠనం చదివి వినిపించారు. పరాభవ నామ సంవత్సరం ప్రారంభం ఈ సంవత్సరములో గ్రహ స్థితులు, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులు, రాజకీయ ఆర్థిక పరిస్థితులలపై పంచాంగ పఠనం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్,ఉప సర్పంచ్ చెపురి వెంకటేష్,మాజీ సర్పంచ్ చిందం రమేష్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, వార్డు సభ్యులు, ప్రజలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ పోచమ్మ నూతన ఆలయానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్ రూ.10 వేలు విరాళంగా అందించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆయనను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లింలకు తోఫా పంపిణీ

**సూర్య, తంగళ్లపల్లి**




రంజాన్ సందర్భంగా తంగళ్ళపల్లిలోని మసీదులో ముస్లింలకు ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం తోఫాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశామన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లక్ష్మిరాజం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం తదితరులు ఉన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా ఉగాది వేడుకలు

**- ఆలయాల్లో ప్రత్యేక పూజలు,పంచాంగ శ్రవణాలు**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఉగాది పండుగ సంబరాలు గురువా రం ఘనంగా జరుపు కున్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు. గ్రామ పురోహితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ట్రాక్టర్ యూనియన్, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వాహనాలకు పూలదండలు అలంకరణలతో ముస్తాబు చేసి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే మహిళల పురోభివృద్ధి

## - మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

సూర్య తిమ్మాపూర్

కాంగ్రెస్ పాలనలోనే మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తారని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో వివో భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటు ఉన్నదని ఆయన చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అందుకు అనుగుణంగానే ఎలాంటి వడ్డీ లేని రుణాలు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్నదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి మహిళా సంఘానికి 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దాన్ని అమలు చేసిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అంతేకాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తూ మహిళలను మహిళా సంఘాల ను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, మహిళా సంఘాల పటిష్టతకు పాటుపడలేదని ఆయన విమర్శించారు. మహిళా స్వయంసేవక సంఘా లకు సంబంధించి గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను బీఆర్ఎస్ పాలకులు చేపట్టారే తప్ప కొత్తవి చేపట్టలేద న్నారు. బీఆర్ఎస్ తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘం, వీవో భవన నిర్మాణాలను వేగవంతం చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ తాళ్ల తిరుపతి, ఉప సర్పంచ్ మహేష్, పార్టీ నాయకులు జె. లింగయ్య, జె రవి, రమేష్ పాశం రాజిరెడ్డి సతీష్ రెడ్డి రవికుమార్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణ కాలనీలో...తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వివో భవనం పనులకు మానకొం దూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి శ్వేత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, దావు సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బుదారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, గోగూరి నరసింహారెడ్డి అజయ్, మాచర్ల శీను, అలవాల బాబు, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నేదునూరు లో...నేదునూరు గ్రామంలో వీవో భవన నిర్మాణం పనులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనకం లక్ష్మీ కొమురయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్, పార్టీ నాయకులు రెడ్డి గాని రాజు, ఉప్పులేటి రాజు మామిడి అనిల్ కుమార్, గోగూరి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఉగాది వేడుకలు

సూర్య- మానకొండూర్



మండల వ్యాప్తంగా తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని మాన కొండూరు మండలంలోని ప్రజలు ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని అన్నారం గ్రామంలోని శ్రీ వర గట్టు ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పురోహితులు సుప్రసన్నచార్యులు రాశి ఫలాల ను చదివి వినిపించిన పంచాంగ శ్రవణాను భక్తులు శ్రద్ధగా విన్నారు. భక్తులకు ఉగాది పచ్చడను అందించి తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పురోహితులు సుప్రసన్నాచార్యులు మాట్లాడుతూ కొత్త చిగుళ్ళు, కోయిల పాటలు, షడ్రుచులతో స్వాగతం చెప్పే తెలుగువారి నూతన సంవత్సరం ఈ ఏడాది శ్రీ పరాభవ నామ సంవత్సరంగా మన ముందుకు వచ్చిందన్నారు. రైతులు, కర్షకులు, ప్రజలు ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆంజనేయస్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ వేడుకల్లో సర్పంచ్ బొట్ల స్వరూప, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్,నాయకులు రాచర్ల రామస్వామి, వడుకపురం జగదీష్, అట్ల గట్టయ్య, గొల్లపల్లి సుధాకర్,కాట వేణు, కుసుంబ మంజుల గోవర్ధన్, అరెల్లి శ్రీహరి,రేగుల కుమార్,బొట్ల వంశీ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ అభ్యర్థిని అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య కరీంనగర్



రాష్ట్రంలోని అత్యున్నత పదవి గ్రూప్ 1 లో కరీంనగర్ పట్టణ కేంద్రానికి చెందిన బత్తుల శివ కుమార్ డీఎస్పీగా ఎంపికై ట్రైనింగ్ ముగించుకొని మొదటిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంని కరీంనగర్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా గౌరవ చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం బత్తుల శివని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసినారు.

# 8వ డివిజన్ లో ఘనంగా ఉగాది వేడుకలు

సూర్య, తిమ్మాపూర్



కరీంనగర్ 8వ డివిజన్ అలుగునూరులో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అలుగునూర్ డివిజన్ యువజన అధ్యక్షులు గట్టేపల్లి దీపక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు నూతన సంవత్సర వేడుకలను స్థానిక ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు డివిజన్ అధ్యక్షులు సల్ల మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వయంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అలుగునూరు గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతన్నలు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.కార్యక్రమ నిర్వాహకులు గట్టేపల్లి దీపక్ కుమార్ మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని, పండుగలు ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తెస్తాయని తెలిపారు. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గట్టేపల్లి దిలీప్ కుమార్, దాసం కమలాకర్, లంక రవి, సిల్ల రాయమల్లు, దొగ్గల ఆంజనేయులు, దాసం శ్రీకాంత్, వొద్దేమల్ల కార్తీక్, కౌశిక్, కడారి సంతోష్, బందేల లాజర్, సిద్ధు, సొల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని సన్మానించిన ఎంపీ, ఎమ్మెల్యే

సూర్య చొప్పదండి



డిసెంబర్ నెలలో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో పూరెళ్ల సహస్ర ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వేరువేరుగా పూల బుకేతో అభినందించి,, సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని కి ఎల్లవేళల అవసరమైన మెళకువలు నేర్పిన ఉపాధ్యాయులు పొన్నాల మహేందర్,, పిట్టల శ్రీనివాస్ లను,, ఎంపీ,, ఎమ్మెల్యే అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

# 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి

సూర్య కరీంనగర్



తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీర బుచ్చయ్య పటేల్, కామ సతీష్ పటేల్ ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐటిక్యాల వెంకట కిషన్ పటేల్, రాష్ట్ర కోశాధికారి మామిడి రమేష్ పటేల్, రాష్ట్ర నాయకులు నూగిళ్ల కిషన్ పటేల్, పసుల రవికుమార్ పటేల్, జిల్లా కోశాధికారి శ్రీగిరి శ్రీనివాస్ పటేల్ జిల్లా నాయకులు వంగ సుధాకర్ పటేల్ గాజ నాగులు పటేల్ వంతల రాజయ్య పటేల్ పెరుక సర్వయ్య పటేల్ శ్రీహరి పటేల్ ఉమామహేశ్వర్ పటేల్ సంజీవ రావు పటేల్ కృష్ణ పటేల్ రాకేష్ పటేల్ రవీందర్ పటేల్ మధు పటేల్ మల్లేశం పటేల్ రమేష్ పటేల్ పాల్గొన్నారు.

# స్వశక్తి మహిళాసంఘాల భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

సూర్య చొప్పదండి



చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో స్వశక్తి మహిళా సంఘాల నూతన భవన నిర్మాణానికి స్థానిక నాయకులు, మహిళలతో కలిసి స్థానిక శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గురువారం రోజున భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, వారిని గౌరవించుకుంటేనే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత- శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస -గంగయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నీజానాపురం చందు,జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు రాజేశం, మున్సిపల్ కౌన్సిలర్లు, స్వశక్తి సంఘం మహిళలు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంట్ వైర్లు దొంగతనం కేసులో నలుగురు అరెస్ట్

సూర్య కరీంనగర్



కరీంనగర్ రూరల్ పరిధిలో జరిగిన కరెంట్ వైర్లు దొంగతనం కేసును పోలీసులు ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ విషయాన్ని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.మార్చి 15 రాత్రి నగునూరు గ్రామంలోని సిల్వర్ స్ప్రింగ్ విల్లాస్ లోని ఒక స్టోర్ రూమ్ నుండి సుమారు రూ.60 వేల విలువైన కరెంట్ వైర్ బండిల్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో గురువారం ఉదయం తీగల గుట్టపల్లి-ఆరేపల్లి రోడ్డులో ఎల్లమ్మ గుడి సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని గుర్తించారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే పట్టుకుని విచారించగా, నగునూరులో జరిగిన దొంగతనాన్ని ఒప్పుకున్నారు. వారి సమాచారం మేరకు దొంగిలించిన కరెంట్ వైర్లను సమీపంలోని పొదల్లో దాచిన చోట నుండి స్వాధీనం చేసుకున్నారు.అరెస్టైన నిందితులు బొంత కుమార్, అలకుంట్ల జంపయ్య అలియాస్ జంపరాజు, సూర శివాజీ, సూర నవీన్‌లుగా గుర్తించారు. వీరు మహబూబాబాద్ జిల్లా నుండి కరీంనగర్‌కు వచ్చి వావిలాలపల్లి, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో కూలి పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఈ దొంగతనానికి పాల్పడ్డామని పోలీసులు ముందు ఒప్పుకున్నట్లు తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన ఎస్ఐ లక్ష్మారెడ్డి, కానిస్టేబుళ్లు సల్మాన్, అఫ్జల్‌లను సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

# సింగరేణి సుస్థిర భవిష్యత్ కు చర్యలు తీసుకుంటున్నాం

**-ఉద్యోగులందరికీ ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు -సిఅండ్ఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కు చర్యలు తీసుకుంటున్నామని సిఅండ్ఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు. సింగరేణి ఉద్యోగులందరికీ, వారి కుటుంబ సభ్యులందరికి శ్రీ పరాభవ నామ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ, రంజాన్ పండుగ సందర్భంగా సిఅండ్ఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మనదైన సంస్కృతి సాంప్రదాయాల వారసత్వాన్ని కొనసాగిస్తూ మనం అనేక పండుగలను జరుపుకుంటూ ఉంటామని, వీటిలో ఉగాది ఎంతో విశిష్టమైనదని, ఉగాది రోజున మనమంతా ఉగాది పచ్చడిలోని చేదు, పులుపు, తీపి, వగరు వంటి ఆరు రుచులను ఆస్వాదిస్తామన్నారు. ఈ ఆరు రుచుల సమ్మేళనం మనకు జీవితంలో ఎదురయ్యే భిన్నమైన పరిస్థితులను సమంగా ఎదుర్కోవాలి అనే గొప్ప ఆలోచనను, స్ఫూర్తిని కలిగిస్తుంటుందన్నారు. మనిషి జీవితంలో ఏ విధంగానైతే ఒడిదుడుకులు వస్తుంటాయో సింగరేణి సంస్థ కూడా తన 137 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో అనేక ఉత్థాన పతనాలను చవిచూసిందని, అయినప్పటికీ యాజమాన్యం, కార్మికులు, కార్మిక సంఘాల సమష్టి కృషి వల్ల కష్టాలను అధిగమించి తిరిగి లాభాల బాటలో ముందుకు పోతూ వస్తోందన్నారు. ఇప్పుడు కూడా కొన్ని క్లిష్ట పరిస్థితులను సింగరేణి సంస్థ ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలుసునని, గతంలో కేవలం ప్రభుత్వ సంస్థలు మాత్రమే బొగ్గును ఉత్పత్తి చేస్తుండేవని, కానీ పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాల దృష్ట్యా బొగ్గు రంగంలో మన దేశం స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థలకు కూడా బొగ్గు ఉత్పత్తి రంగంలో అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల మాదిరిగా పోటీ మార్కెట్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ పోటీ మార్కెట్ లో మనం నిలదొక్కుకోవాలి అంటే మన అనుభవాన్ని, నైపుణ్యాన్ని, ప్రతిభను చూపి నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు వినియోగదారులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే నేడు దేశంలో కోల్ ఇండియాతో పాటు, ఇతర ప్రైవేటు బొగ్గు సంస్థల, విదేశీ బొగ్గు సంస్థల బొగ్గు అమ్మకం ధరలు మన సింగరేణి బొగ్గు అమ్మకం ధర కన్నా చాలా తక్కువగా ఉన్నాయి. మన బొగ్గు నాణ్యత కూడా తక్కువగా ఉంది కనుక ఈ విషయంలో ప్రతి అధికారి, సూపర్వైజర్, కార్మికుడు బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి, నాణ్యత పెంచడానికి ప్రత్యేక కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది మనం



ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించామని, అలాగే ఈ ఏడాది కొత్తగూడెంలో వీకే కోల్ మైన్ ను ప్రారంభించుకు న్నామన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఆవరణలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్లాంటును నిర్మిస్తున్నామని, ఇంతే కాకుండా రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కలిసి 2,300 మెగా వాట్ల థర్మల్ మరియు సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి కూడా సన్నాహాలు జరుగుతు న్నాయన్నారు. అలాగే మరిన్ని విస్తరణ, అభివృద్ధి ప్రణాళికలతో సింగరేణి సుస్థిర భవిష్యత్ కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మనందరం బాగా పనిచేసి కంపెనీని కాపాడుకుంటే వచ్చే లాభాలతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, కొత్త గనులు ప్రారంభించుకోవచ్చన్నారు. ఆ రకంగా దేశానికి సేవ చేసే అవకాశం కలుగుతుందని, ప్రస్తుతం నెలకొని ఉన్న కష్టమైన, క్లిష్టమైన పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మన కంపెనీని కాపాడుకునే బాధ్యత మన పైనే ఉందని తెలుపుతూ మరో మారు మీ అందరికీ ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూ.2కే 20లీటర్ల మినరల్ వాటర్

**- ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభం**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో కేవలం రెండు రూపాయలకే మినరల్ వాటర్ శుద్ధమైన నీరు ఆరోగ్యానికి పునాది అని,ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయాలు తెలిపారు. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామపంచాయతీలో ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని 2రూపాయలకే 20లీటర్ల క్యాన్ వాటర్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం,20లీటర్ల మినరల్ వాటర్ క్యాన్‌ను కేవలం 2రూపాయలకే అందిస్తున్నామని చెప్పారు.ప్రజలకు తక్కువ ధరలో శుద్ధమైన తాగునీరు అందించడమే మా బాధ్యతని,గ్రామంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన నీరు అందుబాటులో ఉండాలని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా కర్తవ్యం, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తాం అని తెలిపారు. మాజీఎంపిటిసి సభ్యులు సాంబారి కొమురయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ఈ విధమైన పథకాలు అమలు చేయడం ఎంతో అవసరం.ఈ నీటి సదుపాయం వల్ల గ్రామ ప్రజలకు చాలా ఉపశమనం కలుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్,వార్డు మెంబర్లు గట్టు రేణుక, మహమ్మద్ రజాక్,జెట్టి లత, మర్రి విజయలక్ష్మి,పంది పెల్లి కీర్తన,వంగల రాము,పిట్టల తిరుపతి,ఇరుకుల్ల సృపిత్ తదితరులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లికి మొక్కులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల వ్యాప్తంగా ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం పోచమ్మ తల్లి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. నర్సింగాపూర్, వల్భాపూర్, బేతిగల్, కనపర్తి, వీణవంక, చల్లూరు గ్రామాల్లోని ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి బోనాలు, కొబ్బరికాయలు, కల్లు, బెల్లపు శాఖలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ కొనసాగడంతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక నినాదాలతో మారుమోగాయి

## అంజన్న అపర భక్తుడు ఓదెలు

**- 35 ఏండ్లుగా ఉచితంగా అభిషేకానికి పాలు**

**సూర్య, హుజురాబాద్**



పుట్టిన ప్రతి మనిషి ఏదో ఒక పని చేయడం ద్వారా జన్మకు సార్థకత పొందుతారు. 35 సంవత్సరాలుగా హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిరోజు తెల్లవారుజామున జరిగే అంజన్న అభిషేకానికి ఉచితంగా పాలు పోసి సుంకరి ఓదెలు తన భక్తిని చాటుకున్నాడు. హుజురా బాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన సుంకరి ఓదెలు గత 40 సంవత్సరాలుగా పాల వ్యాపారం చేస్తున్నాడు. ప్రతిరోజు రంగాపూర్ నుండి పాలను క్యాన్లలో తీసుకుని వచ్చి హుజురాబాద్ లో ఇంటింటికి తిరిగి పాలు పోస్తాడు. తనకు ఆంజనేయ స్వామి మీద ఉన్న భక్తితో పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిరోజు తెల్లవారుజామున జరిగే అంజన్న అభిషేకానికి ఉచితంగా పాలు పోస్తాడు. ఇప్పటి వరకు ప్రతిరోజు తెల్లవారుజామున దేవాలయానికి వచ్చి ఆలయంలో పాలు పోసిన తర్వాతనే ఇతరులకు పాలు పోస్తాడు. ఓదెలు భక్తిని తెలుసుకున్న ఇతర భక్తులు సూచనల మేరకు హుజురాబాద్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 23 సంవత్సరాలుగా, కన్యకా పరమేశ్వరి ఆలయంలో 25 సంవత్సరాలుగా అభిషేకానికి ఉచితంగా పాలు పోస్తున్నాడు. మూడు దేవాలయాల్లో ఉచితంగా అభిషేకాల కోసం పాలు పోస్తున్న ఓదెలు భక్తిని పలువురు అభినందిస్తున్నారు.

## మున్సిపల్ ఉద్యోగుల వర్కర్ల నూతన కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ మున్సిపల్, ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ హుజురాబాద్ నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ లు అన్నారు. అధ్యక్షులుగా ఎండి. అజ్జు, కార్యదర్శిగా బొరగాల రాజ్ కుమార్, కోశాధికారిగా రామగిరి, సులోచన, ఉపాధ్యక్షులుగా రాచపల్లి సరోజన, రొంటాల అన్నపూర్ణ, రాసపల్లి క్రాంతి, సహాయ కార్యదర్శిగా కొలువురి కుమార్, రొంటాల రాజేశ్వరి, ప్రచార కార్యదర్శిగా జెల్ల రాజేష్, సోషల్ మీడియా ఇంచార్జీ మొలుగూరి సతీష్, సభ్యులుగా రొంటాల భాగ్య, మిడిదొడ్డి సుశీల, మహేష్, బండ స్వామి, కొండపర్తి కుమార్, బొరగాల బొందయ్య, ములుగు వినోద లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఉగాది వేడుకలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో నూతన సంవత్సరమైన "ఉగాది" పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి.ఈ సందర్భంగా ప్రముఖ పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించి, పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన గ్రహస్థితులు, ఫలితాలు ప్రజల జీవన విధానంపై ప్రభావాలను వివరించారు. నూతన సంవత్సరంలో సుభిక్షం, శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల శ్రీనివాస్ కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి, పరాభవ నామ సంవత్సరంలో జగిత్యాల పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, జగిత్యాల పట్టణ ప్రజలందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతో షాలతో జీవించాలని కోరుకున్నారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వేద పండితులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రావణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వల్లంపహడ్ గ్రామానికి చెందిన మహేష్ అనునతడు అతని యజమాని అయిన సందవేణి సంపత్ ఆదేశాల మేరకు తన ట్రాక్టర్లో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా తీగలగుట్టపల్లిలోని రైల్వే గేట్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.అదే విధంగా చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన కుడిదల అజయ్ అనునతడు తన యజమాని అయిన శంకరి శ్రవణ్ ఆదేశాల మేరకు నీరుకుల్లా అనిల్ కుమార్ అనువారు తమ ట్రాక్టర్ నందు అక్రమంగా ఇసుక నింపుకొని ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండగా తీగల గుట్టపల్లి లోని రైల్వే గేటు వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన కళ్ళపల్లి సుధాకర్ అనునతడు తన యజమాని అయిన మీసాల సాయిలు ఆదేశాలు మేరకు ఇసుకను రవాణా చేస్తుండగా మొగ్ధంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించనైనది. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## సంప్రదాయాలకు అద్దం పట్టిన గౌడ సంఘం ఉగాది వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండల కేంద్రంలో గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తి, సంప్రదాయాలకు నాంది పలికేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గౌడ కుల వనాన్ని రక్షించే దైవంగా ఆరాధించబడే శ్రీ కంఠ మహేశ్వర స్వామి(కాటమయ్య)కి బూరెలు, తాటి ముంజల నీరు నైవేద్యంగా సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీ కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) గౌడ కులానికి ఆరాధ్య దైవం. వృక్ష సంపద, జీవనాధారాలను కాపాడే శక్తిగా భావిస్తారు. భక్తులకు రక్షణ, ఐశ్వర్యం ప్రసాదించే దైవంగా పూజలు అందుకుంటారు. అనంతరం గౌడ కుల దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లికి కూడా బూరెలు, తాటి ముంజల నీరు నైవేద్యంగా సమర్పించి, భక్తిశ్రద్ధలతో ఆరాధించి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. పండుగ వేళ సంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, గౌడ కుల సంఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు పొన్నం చిన్న వెంకన్న తో పాటు గౌడ కుల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో బిజెపి భారీ బైక్ ర్యాలీ

**సూర్య వీణవంక**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వీణవంక మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ అట్టహాసంగా సాగింది. బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ సారథ్యంలో మామిడాలపల్లి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి వీణవంక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ఈ భారీ ర్యాలీని చేపట్టారు. ముందుగా ఆలయంలో ధ్వజ ప్రతిష్ట కార్యక్రమంతో ర్యాలీని ప్రారంభించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్‌లపై తరలివచ్చి జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. దేశభక్తి, ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా సాగిన ఈ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ... హిందూ సంప్రదాయంలో అత్యంత ముఖ్యమైన ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టడం



సంతోషంగా ఉందన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, నాయకులు ముత్యాల రవీందర్, దాసరి భాస్కర్, పెద్ది మల్లారెడ్డి, మడికొండ వెంకటేష్, ఎనగంటి శ్రీనివాస్, కొమ్మిడి శ్రీనివాస్, హరికృష్ణ, మల్లేష్, దామోదర్, మోటం శ్రీనివాస్, మల్లేష్, సదానందం, దాసారపు అశోక్, హరీష్, ముత్యాల సతీష్, రమణ రెడ్డి, వరుకొలు రాజు, పొన్నాల అనిల్, శివ తదితర నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినముగా ఎస్సై ప్రత్యేక పూజలు

**- శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్సై కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు**

**సూర్య చిగురుమామిడి**



ఉగాది పండుగా పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో చిగురుమామిడి ఎస్సై పృధ్విధర్ గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎస్ఐ కుటుంబ సభ్యులకు వారు ఘన స్వాగతం పలికి కండువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చరిత్రను విశిష్టతను ఆలయ ధర్మకర్త శేషం నరసింహ చార్యులు,అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు ఎస్సైకి వివరించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ఎలాంటి వివాదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో అన్ని గ్రామాల ప్రజలు ఉండాలని ఎస్సై కోరారు.

# 12 మంది బాలికలకు ఎయిర్ హోస్టెస్ ఉద్యోగాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని పేద విద్యార్థినులను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేపట్టిన వినూత్న కార్యక్రమం సత్ఫలితాలనిచ్చింది. కలెక్టర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని 'గో ఫ్లై ఇంటర్నేషనల్' సంస్థలో ఆరు నెలల ఎయిర్ హోస్టెస్ శిక్షణ పూర్తి చేసుకున్న 20 మంది బాలికలలో, 12 మంది వివిధ అంతర్జాతీయ మరియు దేశీయ విమానయాన సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడాధికారి సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత బాలికలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణకు పంపించినట్లు తెలిపారు.



ఎంపికైన అభ్యర్థులను గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన బాలికలు ఇలాంటి రంగాల్లో రాణించేందుకు బాలికలు ముందుకు రావాలని అన్నారు. ఈ ట్రైనింగ్‌కు సంబంధించి అయ్యే పూర్తి ఖర్చులను జిల్లా యంత్రాంగమే భరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. బాలికలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ కలలను సాకారం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 'గో ఫ్లై' డైరెక్టర్ విశ్వరూపిణి, వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, ఉద్యోగాలు పొందిన విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీలుగా తోట, సూర, పర్శవేన

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీలుగా తోట చంద్రయ్య, పర్శవేన శ్రీనివాస్, సూర సమ్మయ్య(పాలకుర్తి) ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. సెక్రటరీ గా బుద్దార్తి బుచ్చయ్య(రామయ్యపల్లి, రామగిరి), కటకం రవీందర్(రొంపికుంట, కమాన్ పూర్), గాండ్ల మోహన్(కమాన్ పూర్), ఎక్సిక్యూటివ్ మెంబర్ కుందారపు బాపు(రొంపికుంట, కమాన్ పూర్), శివ శంకర్(జూలపల్లి, కమాన్ పూర్), కాటం సత్యం(రామగిరి)లను నియమించారు. నాపై నమ్మకం ఉంచి నాకు జనరల్ సెక్రటరీగా నియమించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్, పిసిసి జనరల్ సెక్రటరీ దుద్దిల్ల శ్రీను బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌లకు తోట చంద్రయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

# సుల్తాన్‌పూర్ గ్రామంలో ఉగాది పర్వదినం: నామ సంవత్సరం ప్రకటింపు

**- శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం, భక్తుల సందడి**

**- సర్పంచ్ బాపయ్య**

**సూర్య,ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామ ప్రజలు ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, ఈ సంవత్సరానికి సంబంధించిన పర్వదినం నామ సంవత్సరాన్ని ప్రకటించారు. వేద పండితుడు చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ కొత్త సంవత్సర ప్రాముఖ్యత,



ఫలితాలు, శుభాశుభ సూచనలను వివరించారు. అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించి, శ్రీ భక్త ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులతో పాటు గ్రామ ప్రజలకు పంచాంగ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాపయ్య, ఉప సర్పంచ్ రమేష్ రావు, గురుస్వామి, కొమురయ్య, రాజేశం, శేఖర్, స్వామి, అరవింద్, ఆకుల హరీష్, మనోజ్,పాల్గొన్నారు. మహిళలు, యువత, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొని, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ మూడవ విడత మూల్యాంకనం ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుండి మూడవ విడత మూల్యాంకనము ప్రారంభమవుతుంది అని క్యాంప్ ఆఫీసర్ బి నారాయణ తెలిపారు. మూడవ విడతలో వృక్ష శాస్త్రము,జంతుశాస్త్రం,వాణిజ్య శాస్త్రం,చరిత్ర సబ్జెక్టులలో మూల్యాంకనము ప్రారంభించబడుతుంది ప్రభుత్వ, ప్రైవేటు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, మైనారిటీ కళాశాల, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, కస్తూర్బా గాంధీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు పై సబ్జెక్ట్స్ బోధించేవారు విధిగా మూల్యాంకన కేంద్రంలో పనిచేయుటకు ఉదయము 10 గంటలకు హాజరుకావలెను. మీ కళాశాల లాగిన్లలో గల ఆర్డర్స్ను డౌన్లోడ్ చేసుకుని ప్రిన్సిపాల్ ద్వారా రిలీవింగ్ ఆర్డర్ను తీసుకొని శుక్రవారం రోజున హాజరు కాగలరు. ఎవరైనా అధ్యాపకుల ఆర్డర్స్ కళాశాల లాగిన్లలో గనక లేనప్పుడు కళాశాల నుండి రిలీవింగ్ ఆర్డర్తో క్యాంప్ ఆఫీసర్‌ని సంప్రదించగలరు. మూల్యాంకన విధులలో ఎవరికి మినహాయింపు లేదని ఆర్డర్స్ వచ్చిన ప్రతి ఒక్కరూ విధులలో చేరవలసిందిగా నిబంధనల ప్రకారం విధులలో పాల్గొనని వారిపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఉగాది వేడుకల్లో ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత

**సూర్య-గోదావరిఖని**

తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఇక్కడి ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్షిప్ లోని రిక్రియేషన్ క్లబ్‌లో జ్యోతిక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉత్సాహంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 'పరాభవ' నామ సంవత్సర ఆరంభాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇక్కడి ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత హాజరై వేడుకలను ప్రారంభించారు. అలాగే వివిధ విభాగాల జీఎంలు ముఖుల్ రాయ్, మనీష్ అగర్వాల్, ఏజీఎం (హెచ్ఆర్) బిజోయ్ కుమార్ సిక్దార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్, ఎన్టీపీసీ మజ్దూర్ సంఘ్, ఎన్ఈఏఆర్ ప్రతినిధులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో టౌన్‌షిప్ ఆలయ పూజారి ఉగాది ప్రాముఖ్యతను వివరించారు. పంచాంగం వినిపించి రాశి, నక్షత్రాలు, గ్రహాల ప్రభావం ఆధారంగా రాబోయే సంవత్సరంలో ఎన్టీపీసీ అభివృద్ధి, శ్రేయస్సుపై విశ్లేషణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చందన్ కుమార్ సమంత ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ.. "పని అంటే పూజ" అనే సిద్ధాంతాన్ని ప్రతి ఉద్యోగి



ఆచరణలో పెట్టాలని సూచించారు. సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో, నిజాయితీతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంతోషభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం చివర్లో అందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలతో ముగిసింది.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

**సూర్య జగిత్యాల అర్బన్**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటి జెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పరాభవ నామ ఉగాది పండుగ సంబరా లు ఘనంగా నిర్వహించారు. గురువారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యా లయంలో ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, బూరెలు పంపిణీ చేశారు. జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 20 మంది సీనియర్ సిటిజెన్లకు ఉగాది పురస్కారాలు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే. కృష్ణా రెడ్డి, సీనియర్ సిటి జెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్‌ల చేతుల మీదుగా అందించి సన్మానించారు. హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ చెడు లక్షణాల ఓటమే పరాభవ నామ సంవత్సర సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావ్, జగిత్యాల క్లబ్ మెంబర్ పుప్పాల నర్సింగారావు, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా ఉగాది వేడుకలు...

### - పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పంచాంగ శ్రవణ పఠన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అర్చకులు కొండపాక శ్రీనివాసాచార్యులు, శివలు నూతన సంవత్సర ఫలితాలను వివరించగా, ఎమ్మెల్యే పంచాంగ పఠనాన్ని ఆలకించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణారావు పోలీస్ అధికారులకు, కౌన్సిలర్లకు, సర్పంచ్‌లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఉగాది వెలుగులు నిండాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ ఆదివరాహ స్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి క్షేత్రంలో ఉగాది ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాంగ శ్రావణాన్ని సముద్రాల వేణుగోపాలాచార్యులు ప్రజలకు వివరించారు. ఈవో కొసన కాంతరెడ్డి , ఆలయ ప్రధాన ఆచార్యులు కలకుంట్ల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన వాహనాలకు మరియు వాహనాలకు పలువురు పూజలు చేయించుకున్నారు. స్వామివారిని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ దంపతులు, ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్, స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, తదితరులు దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం పలువురు ప్రసాద వితరణ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అలాగే గ్రామాల్లో ఉగాది ఉత్సవాలను పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం పిరమిడ్ వారు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయగా శివసేన సమితి ఆధ్వర్యంలో మజ్జిగను భక్తులకు అందించారు. స్వామివారిని సుమారు పదివేల మంది భక్తుల వరకు దర్శించుకున్నారు.





## ఐఎంఏ హెల్త్ కప్‌లో పోలీస్ టీమ్ విజయం

### - అర్ధ సెంచరీతో మెరిసిన సీఐ ప్రవీణ్ కుమార్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ఐఎంఏ (IMA) హెల్త్ కప్‌లో భాగంగా గురు వారం నిర్వహిం చిన పోలీస్ v/s ప్రెస్ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహం గా సాగింది. ఈ స్నేహపూర్వక మ్యాచ్‌ను పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ టాస్ వేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రతీ ఉద్యోగి పని ఒత్తిడికి గురికావలసి వస్తుందని దీంతో కొంత మానసిక ప్రశాంతతకు దూరం అవుతాడని, ఇలాంటి క్రీడల వల్ల ఒత్తిడిని దూరం చేసుకోవడానికి, తిరిగి విధులను మరింత ఆసక్తిగా చేసుకోవడానికి తోడ్పడుతాయని అభిప్రాయపడ్డారు. హెల్త్ కప్ నిర్వహిస్తున్న వైద్యులు రేగళ్ళ రమాకాంత్, ప్రణీత్ తదితరులను ఆయన అభినందించారు. టాస్ గెలిచిన ప్రెస్ టీమ్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకోవడంతో, పోలీస్ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. పోలీస్ జట్టులో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. మైదానం నలుమూలలా షాట్లు కొడుతూ ప్రత్యర్థి బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఆయన, మెరుపు అర్ధ సెంచరీ (50 పరుగులు) సాధించి జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఇరు జట్ల ఆటగాళ్లు క్రీడా స్ఫూర్తితో ఆడి మ్యాచ్‌ను రక్తికట్టించారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగంలో అద్భుతంగా రాణించిన పోలీస్ జట్టు 25 పరుగుల తేడాతో జర్నలిస్టుల జట్టును ఓడించి విజయాన్ని అందుకుంది.సీఐ ప్రవీణ్ కుమార్ అర్ధ సెంచరీ పూర్తి చేయడంపై తోటి పోలీస్ అధికారులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.



## నందికుంట మల్లికార్జున స్వామి కమాన్ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి లో పురాతన మల్లిఖార్జునస్వామి దేవాలయం కమాన్ నిర్మాణం కోసం ఉగాది పర్వదినాన గ్రామ సర్పంచ్ రాజకుమార్ దార, ఒగ్గు పూజారి మక్కపెల్లి నర్సయ్యలు గ్రామస్థుల సమక్షంలో భూమి పూజ చేశారు.గత కొన్ని సంవత్సరాలనుండి కమాన్ నిర్మాణం కోసం చేస్తున్న ప్రయత్నం పలించేకపోవడంతో బుధవారం గ్రామ పంచాయతీ కార్యవర్గం, యువత, గ్రామస్తులు కలిసి ఏప్రిల్ 10వరకు అన్నికులాల ప్రాతినిధ్యంతో గ్రామభివృద్ధి కమిటీ వేయాలని నిర్ణయించుకొని ఉగాది రోజున భూమి పూజ చేశారు.కమాన్ నిర్మాణం కోసం భక్తులు ఎవరు ముందుకు వచ్చినా చందాలు తీసుకొని గ్రామభివృద్ధి కమిటీ ద్వారా పనులు చేపిస్తామని సర్పంచ్ రాజకుమార్ దార తెలిపారు.ఈ కార్యక్రమంలో గాగిరెడ్డి మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ సంకరి నర్సింగం, గద్దె తిరుపతి, ముత్యాల తిర్మల్ రెడ్డి, రాజారావు లింగయ్య తిరుపతి, ఎగ్గేల సాగర్, గద్దె మహిపాల్, సామంతుల కొమురయ్య, పానగంటి కిషన్, ఓజ్జల వెంకటేశం, ఏనుగు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి పట్టణం సుభిక్షంగా ఉండాలి

### - మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని శాంతినగర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం, ఈ నెల 27న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ లగ్న పత్రికను అర్చకులు చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముడుసు రాంరెడ్డి, సాంబిరెడ్డి, సారథి రెడ్డి, అనిల్ రెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్‌లో ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి శోభయాత్ర

**సూర్య-ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో గురువారం శ్రీ ఆంజనేయ స్వామి శోభయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి భక్తులు, హనుమాన్ మాలలు ధరించిన సుమారు 30 మంది స్వాములు పాల్గొన్నారు. శోభయాత్ర సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులు శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని అలంకరించి గ్రామంలోని ఇంటింటికి, వాడవాడకు తీసుకెళ్లారు. మహిళలు మంగళహారతులతో స్వామిని ఆహ్వానిస్తూ పూల దండలతో స్వాగతం పలికారు.భక్తులు హనుమాన్ పాటలు ఆలపిస్తూ, భజనలు చేస్తూ శోభయాత్రను ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లారు. మహిళలు కోలాటాలు ఆడుతూ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచారు. గ్రామంలోని చిన్నా పెద్దలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డీసీసీ అధికార ప్రతినిధిగా సెగ్గెం రాజేశ్ నియామకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధికార ప్రతినిధిగా మంథని ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు సెగ్గెం రాజేశ్ నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గతంలో మంథని ఎంపీటీసీగా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, మండల పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన రాజేశ్ సేవలను గుర్తించి అధిష్టానం ఈ బాధ్యత అప్పగించింది.తన నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, డీసీసీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్‌లకు రాజేశ్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో జిల్లా అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## 4, 5వ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

### - సర్పంచ్ కప్పల ప్రవీణ్

**సూర్య-ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలోని 4, 5వ వార్డుల్లో ఎమ్మెల్యే ఈజీఎస్ పనుల కింద రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఈ రోడ్లు పూర్తికావడంతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలుగనున్నాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు నరేందర్, రాకేష్, పోచాలు, కార్తీక్, రమేష్, మధుకర్, శ్రీధర్, అనిల్, శ్రీకాంత్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డులకు చెందిన పెద్దలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్ - కాంగ్రెస్ మధ్య లోపాయికారీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నేతలను తొక్కుకుంటూ సీఎం పదవికి చేరుకున్నారని విమర్శిస్తూ, అసమ్మతి సమావేశాలు నిర్వహించే నేతలకు వార్నింగ్ ఇచ్చినట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీర్వాదంతో పదవులు రావాలని, ఇలాంటి భాష ఉపయోగించడం సరైంది కాదని సూచించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించకపోవడం, అలాగే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.అసెంబ్లీలో వందేమాతరం గేయం బహిష్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, జాతీయ గేయాన్ని అవమానించినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని, కానీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు.రైతు భరోసా పథకం అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, వేల కోట్ల రూపాయల బకాయిలు రైతులకు చెల్లించాల్సి ఉన్నాయని చెప్పారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని



డిమాండ్ చేశారు.మూసీ ప్రక్షాళనకు బీజేపీ మద్దతు ఉన్నప్పటికీ, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. బాధితులకు పూర్తి పునరావాసం కల్పించిన తరువాతే పనులు ప్రారంభించాలని సూచించారు. ఉగాది సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పరాభవ నామ సంవత్సరం అందరికీ విజయాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు.



## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

సూర్య, హుజూరాబాద్

తెలుగు నూతన సంవత్సరాదిగా జరుపుకునే ఉగాది పండుగ పర్వదినాన్ని గురువారం హుజూరాబాద్ లో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రజలు తమ ఇంటిని శుభ్రం చేసుకుని మామిడాకులు కట్టి ఇంటి ముందు అందమైన ముగ్గులు వేసుకున్నారు. పండుగను పురస్కరించుకొని ఉగాది పచ్చడి, భక్షాలు, ఇతర పిండి వంటలు చేసుకుని ఇంట్లో భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సాయంత్రం హుజూరాబాద్ పట్టణంలోని రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, హనుమాన్ దేవాలయాలలో వేద పండితులు శ్రీధరాచార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు, లలిత్ లు పంచాంగ శ్రవణం నిర్వహించారు. శ్రీ పరాభవ సంవత్సరంలోని వివిధ అంశాలను ప్రస్తావించి, రాశుల ఫలాలను వివరించారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## - కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్‌లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమృద్ధి వర్షాలు కురిసి పాడిపంటలు పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని



ఆకాంక్షించారు. ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా ప్రజలకు చేరాలని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. మూసీ అభివృద్ధి విషయంలో నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు.





## వల్భాపూర్‌లో పండుగ పూట విషాదం...

### - షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం...

సూర్య వీణవంక

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో పండుగ పూట విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మిడిదొడ్డి లక్ష్మయ్య, జానమ్మ దంపతుల నివాసంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ. 22,000 విలువైన గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులతో పాటు ఇంట్లో దాచుకున్న రూ. 5,000 నగదు అగ్నికి ఆహుతయ్యాయి. ఉన్న ఒక్క ఇల్లు కాలిపోవడంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో వీధిన పడింది. పండుగ పూట గూడు కోల్పోవడంతో బాధితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. "సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డాం. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి మమ్మల్ని ఆదుకోవాలి" అని బాధితులు వేడుకుంటున్నారు. గ్రామస్తులు సైతం స్పందిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించి, ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని కోరుతున్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు కీలక పదవి..

(మొదటి పేజీ తరువాయి)

నిలిచింది.విజయరమణారావు నియామక వార్త తెలియగానే పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ తమ అభిమాన నాయకుడికి దక్కిన గౌరవాన్ని వేడుకగా జరుపుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఈ పదవి మరింత దోహదపడుతుందని స్థానిక నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి విజయరమణారావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమర్థవంతంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.



## ప్రజాసేవే లక్ష్యం...

- గ్రామ స్థాయి నుండి ఎమ్మెల్యే స్థాయికి ఎదుగుదల..
- 2009లో మొదటిసారిగా పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయం..
- జిల్లా స్థాయిలో పలు కీలక బాధ్యతలు...
- ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర

పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన చింతకుంట విజయ రమణారావు ప్రజాసేవలో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడిగా నిలిచారు. సాధారణ కుటుంబం నుండి వచ్చిన ఆయన, క్రమశిక్షణ, పట్టుదలతో రాజకీయాల్లో అగ్రస్థానానికి ఎదిగారు. 1956 నవంబర్ 8న ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో జన్మించిన విజయరమణారావు, చిన్ననాటి నుంచే ప్రజా సమస్యలపై ఆసక్తి కనబరిచారు. ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన ఆయన వ్యవసాయం, రాజకీయాలను వృత్తిగా ఎంచుకుని ప్రజలకు సేవ చేయడం ప్రారంభించారు. 1983లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయన మండల అధ్యక్షుడిగా, జెడ్పీటీసీగా, యువత జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలు కీలక పదవులు నిర్వహించారు. జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. 2009లో పెద్దపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల నమ్మకాన్ని అందుకున్నారు. తన పదవీకాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించారు. తరువాత 2017 అక్టోబర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరి తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. ప్రస్తుతం కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు చేరువగా ఉంటున్నారు.ప్రజల పట్ల అంకితభావం, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న చింతకుంట విజయరమణారావు పెద్దపల్లి ఎమ్మెల్యే గా,రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడిగా నిలిచారు.



# వార్డు అభివృద్ధి కోసం....కౌన్సిలర్ భర్త అత్యుత్సాహం.....!

**- చెత్త సేకరణ ట్రాక్టర్ ను నడిపిన వైనం - అనుకోని సంఘటన జరిగితే బాధ్యులేవరు - అధికార దుర్వినియోగం అంటున్న ప్రజలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణ పరిధిలో ఇటీవల కౌన్సిలర్లుగా గెలుపొందిన వారిలో కొందరు వార్డు అభివృద్ధి కోసం "పరితపిస్తున్నారు". అందుకోసం తమ పరిధులు దాటి అధికారాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో అధికారులను, మున్సిపల్ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తు న్నారు. తాము చేసిన అధికార దుర్వినియోగానికి "వార్డు అభివృద్ధి కోసం" అని పేరు పెట్టుకుంటున్నారు. తమ చర్యలు అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి తలనొప్పి వ్యవహారంగా మారుతాయని కనీసం గ్రహించని కొందరు కౌన్సిలర్లు తాము చేసినదే న్యాయం, వార్డు అభివృద్ధి కోసం ఏదైనా చేయచ్చని మొండిగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు కొందరు మహిళా కౌన్సిలర్ల భర్తలు వార్డు అభివృద్ధి కోసం "కఠిన" నిర్ణయాలు తీసుకుంటున్నారు. జగిత్యాల పట్టణంలోని ఓ వార్డులో చెత్త సేకరించే మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ వ్యక్తిగత కారణాలతో గురువారం విధులకు రాలేదు. దీంతో ఆ వార్డు మహిళా కౌన్సిలర్ భర్త తానే స్వయంగా చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ నడిపి తానేదో వార్డు కోసం త్యాగం చేసినట్టు వ్యవహరించాడు. అయితే ఇది పూర్తిగా అధికార దుర్వినియోగం అని పలువురు మండిపడుతున్నారు. ట్రాక్టర్ నడిపే క్రమంలో ఏదైనా జరుగరాని సంఘటన జరిగినా, ట్రాక్టర్ లో విలువైన పార్ట్ లు డామేజ్ అయినా, మాయమైనా, ట్రాక్టర్ లో ఏదైనా సాంకేతిక లోపం తలెత్తినా దానికి బాద్యులు ఎవరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మున్సిపల్ లోని అన్ని కీలక శాఖల్లోకి కూడా చొచ్చుకుపోయి దౌర్జన్యానికి పాల్పడే ప్రమాదం ఉంటుందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు పరిధిలో పని చేసే పారిశుద్ధ్య సిబ్బంది, ఉద్యోగు లు పని సరిగా చేయకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి కాని, ఇలా అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటం సమంజసం కాదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజా సేవ కోసం, వార్డు అభివృద్ధి కోసం తపన పడి నూతనంగా కౌన్సిలర్లుగా గెలుపొందిన వారికి వారి హక్కులు, విధుల గురించి ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణంలో చర్చ కొనసాగుతుంది.

## నిరుపేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం బీద కుటుంబాలకు రంజాన్ కిట్లను గురువారం మెహరాజ్ ఖాన్ అందజేశారు.కమాన్ పూర్ మండలానికి చెందిన మహమ్మద్ ఖాన్ జ్ఞాపకార్థం ( రిటైర్డ్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ) ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తనయుడు మెహరాజ్ అహ్మద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కమాన్ పూర్ మండలానికి చెందిన రొంపికుంట ,గుండారం, కమాన్ పూర్ ముస్లిం వంద 100 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబాలు సభ్యులు మరియు షౌకత్ ఖాన్ వరి తండ్రి పేరు మీద ప్రత్యేక ప్రార్థనలు మరియు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో షౌకత్ ఖాన్, మహమ్మద్ యూసుఫ్ లల్లూ, సయ్యద్ నజీబ్, అఫ్రోజ్, అహ్మద్ హుస్సేన్, అబ్రోజ్ షోహెబ్, వాజీద్, అస్మాత్, ముజాహిద్, సద్దాం, బాబులు గౌస్, అజ్జు, మైనార్టీ సోదరులు,పాల్గొన్నారు.

## ఎలిగేడు మండలం కేంద్రంలో ఉగాది వేడుకలు ఘనంగా

**- సర్పంచ్ కప్పల ప్రవీణ్**

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా రామాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు పూజలు నిర్వహించి నూతన పర్వదినం నామ సంవత్సరాన్ని ప్రకటించడంతో పాటు, సంవత్సర ప్రాముఖ్యత, ఫలితాలు, శుభాశుభ సూచనలపై వివరించారు. అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు పంచాంగ వివరాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్, మహిళలు, యువత, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీ కోదండ రామాలయం లో గురువారం పంచాంగ శ్రవణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పండితులు గోవర్ధనగిరి వేణు మనోహర చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగ విశేషాలను వివరిస్తూ, గ్రహస్థితులు, రాశిఫలాలు, శుభ ముహూర్తాలు, వర్షాభావం-వర్షపాతం వంటి అంశాలను భక్తులకు వివరించారు. అలాగే ప్రజలు ధార్మికంగా, సత్సంకల్పాలతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సెంటినరీ కాలనీ తో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా ఆలకించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆది వరాహస్వామి క్షేత్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఆలయ కార్యనిర్వహణాధికారి కాంతారెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గన్నవరపు రవి, ఉపాధ్యక్షులు బిల్లా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సభ్యులు చిగ్రసత్యం, దేవునూరి చంద్రమౌళి, సుద్దాల కృష్ణమూర్తి, మానక ఓదెలు, తుండ్ల శ్రీనివాస్, కూనరాపు సతీష్, గుంపుల సతీష్, ఆవునూరి శంకర్, తాడికొండ రాజశేఖర్, నేలకశీటి కుమార్, బత్తుల శ్రీనివాస్, మల్యాల అశోక్, నాగరాజు, శివసేన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్జీ3 ఓసి1లో ఉగాది వేడుకలు ఘనంగా

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి రామగుండం ఆర్జీ3 ఓసి1 సైట్ ఆఫీస్‌లోని మైసమ్మ ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. ఉద్యోగులందరూ ఆరోగ్యంతో ఉండి, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మంచి ఉత్పత్తి సాధించాలని కోరుతూ మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఉద్యోగులు ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆలయంలో అమ్మవారి సిరా ప్రసాదం, పులిహోర, ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ఉద్యోగుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి డిటి రావు, గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి పాటింగ్ , మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, సంక్షేమ అధికారి సాయి స్వరూప్, నాయకులు ఎం. ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లేష్ యాదవ్, శేఖర్, నాగమల్లు, విజయ్, కుందార బాపన్న తదితరులు పాల్గొన్నారు.

## సిద్ది పేట లో రైతు మహోత్సవం

**-సుమారు 200 కంపెనీలు స్టాళ్ల ఏర్పాటు**

**-మండల వ్యవసాయ అధికారి ఉమాపతి**

**సూర్య - ఎలిగేడు**



ఈ నెల 20 శుక్రవారం ప్రజా పాలనా - రైతు మహోత్సవం లో భాగంగా సిద్ది పేట జిల్లా నర్మెట్ట లో వ్యవసాయ సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి ఒక ప్రకటన లో తెలిపారు. వ్యవసాయ సదస్సు లో 200 కంపెనీల స్టాళ్ల ప్రదర్శన లో పలు అంశాల పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలం లోని 12 గ్రామాలకు చెందిన రైతులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 12 గ్రామాల రైతుల కోసం మూడు బస్ లను ఏర్పాటు చేశామన్నా రు.ఎలిగేడు ప్రాంత రైతు లకు కోసం బస్టాండ్ లో బస్ ఉంటుందన్నా రు.ధూళికట్ట గ్రామపంచాయతీ,సుల్తాన్ పూర్ గ్రామపంచాయతీ సెంటర్ల నుండి రేపు ఉదయం,6:30 గంటలకు 3 బస్సులు ఏర్పాటు చేసిన బస్ ల ద్వారా సిద్ది పేట్ కు వెళ్లుతామన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని ఉమాపతి పేర్కొన్నారు.

## ఉగాది సందర్భంగా అందరికీ శుభం కలగాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని జీ.ఎం. కార్యాలయ ఆవరణలో గురువారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సంవత్సర తీపి, చేదు జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖ సంతోషాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు.అంతే కాకుండా గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో అధిగమించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు.వేడుకల్లో భాగంగా ఉగాది పచ్చడిని జీ.ఎం. కార్యాలయ ఉద్యోగులందరికీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళీ కృష్ణ, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటు జీఎం బండి సత్య నారాయణ, విభాగాధిపతులు బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, జనార్ధనరెడ్డి, రాజారెడ్డి, సునీల్ ప్రసాద్, శ్యామల తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా పని చేద్దాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అభివృద్ధి ధ్యేయంగా పని చేద్దామని గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు , వార్డు సభ్యులు అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో రాజేంద్రనగర్ లో సీసీ రోడ్డుకు ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. కాగా ఆ పనులను కొబ్బరికాయ కొట్టి స్థానిక సర్పంచ్ పోచాలు మరియు వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలోని సమస్యలు తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేందర్, గ్రామ కార్యదర్శి బచ్చుల ప్రసాద్,వార్డు సభ్యులు , గాదె లత, రాచకొండ రజిత ,పిడుగు కవిత ,వడ్లకొండ వసంత పద్మ, పిడుగు సదయ్య, దామెర దేవయ్య,గరిగంటి కృష్ణ, కారోబార్ భీమరాజు తో పాటు తంగేనా పల్లి నరేష్, గుండ నరసయ్య, రాచకొండ శంకర్,తదితరులు ఉన్నారు

## తిరుమలలో ఎన్. బలరాం నాయక్ (ఐఆర్ఎస్) కుటుంబ సమేత దర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నూనావత్ బలరాం నాయక్(ఐఆర్ఎస్) కుటుంబ సమేతంగా స్వామివారి దివ్య దర్శనం పొందారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారు స్వామివారి సన్నిధిలో కొంతసేపు ధ్యానం చేసి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం పొందిన అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుమల పర్వత ప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక వాతావరణం తనకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించిందని పేర్కొన్నారు.



# రామగుండం నగరానికి ప్రగతిదాయకం పరాభవ నామ సంవత్సరం

## - నగర మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని:**

పరాభవ నామ సంవత్సరం రామగుండం నగరానికి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే సంవత్సరమని నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పంచాంగ శ్రవణంలో పేర్కొన్నట్టుగా పరాభవ నామ సంవత్సరం ధర్మబద్ధంగా కష్టపడేవారికి విజయాన్ని, అవినీతిపరులకు అపజయాన్ని అందించే సంవత్సరమని చెప్పారు. రామగుండంలో అవినీతి రహిత పాలనను అందిస్తూ, ధర్మబద్ధంగా పని చేసి అభివృద్ధి సాధించాలని



పిలుపునిచ్చారు. గత రెండేళ్లలోనే రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా సుమారు రూ.800 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తూ, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఒజ్జల వెంకటేశ్వర శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. రామగుండం నగరానికి మంచి కాలం ప్రారంభమైందని, వచ్చే ఎనిమిది నెలల్లో నగరం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. గోదావరి తీరం వద్ద పుష్కర స్నానాలు చేయడం శ్రేష్టమని పేర్కొన్నారు. అనంతరం రాశి ఫలితాలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, నగర పాలక సంస్థ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు. ఉగాది పచ్చడి సహా పలు భక్ష్యాలను పాల్గొన్న వారికి వడ్డించారు.

# ఎలిగేడు కాంగ్రెస్ పార్టీ సంబరాలు.

## - ఎమ్మెల్యేకు ప్రభుత్వ విప్ పదవిపై సంబరాలు

**సూర్య - ఎలిగేడు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌక్ లో వారు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అదినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు, సర్పంచ్ లు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకటరెడ్డి, పల్లెర్ల వెంకటేష్, మారం కొంరయ్య, ఉపసర్పంచ్ ముంజం నరేష్,మాజీ ఉప సర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్ రావు, బూర్ల సత్యం, మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, తిరుపతి గౌడ్, నాయకులు చింతకుంట మనోహర్ రావు , గుడుగుల మహేందర్, ముత్కల మల్లేశం, నరేష్, తిరుపతి, శ్రీనివాస్, రమేష్, ముంజ ముత్యాలు, సంపత్, భూమేష్, సత్యనారాయణ, విజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

# భక్తఅంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్తఅంజనేయ స్వామి ఆలయంలో శ్రీ పరాభావ నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నూతన సంవత్సరంలో పాడి పంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వకుళాభరణం వెంకటేష్ నూతన పంచాంగ శ్రవణం వినిపించారు.భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఆలయంలో ప్రతి పౌర్ణమికి నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి మెరుగు శోభన్ బాబు,సింఘం రమేష్,నెరేళ్ల సతీష్,గోళి సత్తయ్య, జైశెట్టి రామకృష్ణ,వేముల శేఖర్,మెడి చెలిమెల సత్యం లు రూ.40లక్షల విలువ చేసే వంట సామగ్రిని ఆలయ కమిటీకి అందజేశారు. ధాతలను ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ కమిటీ సభ్యులు శాలువలతో ఘనంగా సన్మానించారు. అలాగే ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా బందెల రమేష్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆయన ను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,పెద్దూరి భరత్, బండమీది గోపి,గుమ్ముల సతీష్,జూపాక కిరణ్,బందెల రమేష్,గుమ్ముల వెంకటేష్, బందెల నర్సయ్య,సాగాని శ్రీనివాస్, ముగాల సతీష్,అంబరీష్, రంగు అజయ్,కొప్పుల ప్రవీణ్,రాంలాల్, ఎర్రోళ్ల దీపక్,ఎనగందుల నరేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.



# రాజారాంపల్లి లో ఇఫ్తార్ విందు తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



పేద ముస్లీం మైనార్టీలకు వారి కష్టం సుఖాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ఎండపల్లి మండలం లోని రాజారాం పల్లి గ్రామంలో రంజాన్ పండగ సందర్భంగా మండలాలకు చెందిన ముస్లీం లకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని ముస్లీం సోదరులకు 2050 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి పట్టణంలోని మజీద్ లు, ఈద్గా, ఖాబ్రాస్థాన్ లో అభివృద్ధి కొరకు రూ. 51 లక్షలు కేటాయించిన మంత్రి వివరించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ముస్లీంల మసీదుల అభివృద్ధి కోరకు అవసరమైన నిధులు అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని మంత్రి అడ్లూరి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎండపల్లి తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీవో కృపాకర్,వెల్గటూర్ ఎంపీడీవో నరేష్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఉమ్మడి వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, ఎండి బషీర్ పాల్గొన్నారు.

# జువ్వాడి భవన్‌లో ఉగాది పంచాంగ శ్రవణం

**సూర్య, కోరుట్ల**

పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్‌లో ఉగాది పండుగ సందర్భంగా శ్రీ పరాభవ నామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ఎడ్ల జలజ రమేష్, తోట గంగాధర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మేడిపల్లి శిరీష-శేఖర్, మాజీ కౌన్సిలర్ జిందంలక్ష్మీనారాయణ, ఆడెపు కమల మధు, నాయకులు సంఘ లింగం, మచ్చ కవిత, సాయిబాబా దేవాలయ డైరెక్టర్లు కిరణ్, అరవింద్, నాయకులు నర్సయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# బలహీనతలను అధిగమించి విజయం వైపు అడుగులు వేయాలి

## - ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈ తెలుగు సంవత్సరాది పరాభవ నామ సంవత్సరంలో మన లోని బలహీనతలను అధిగమించి విజయం వైపు అడుగులు వేయాలని వాకర్స్ ఆకాక్షించారు. ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు.వక్తలు ఉగాది పండుగ విశిష్టతను వివరిస్తూ కొత్త ఆశలతో జీవించాలని, నేటి కాలంలో ఉమ్మడి కుటుంబ ఆవశ్యకతను , అన్యోనాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 200 మంది పాల్గొన్న వాకర్ లు కొత్త సంవత్సరంలో ఇంకా ఆరోగ్యం వైపు అడుగులు వేస్తూ నూతన ఉత్తేజంతో జీవనం కొనసాగిస్తామని ఉద్ఘాటించారు. అనంతరం ఉగాది పచ్చడి ఆరగించి, బూరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరిగేల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, వాకర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గుండా సురేష్, సాగి శ్రీధర్ రావు, ఎర్ర నర్సయ్య, అంబారీ శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ లు రాజేష్, ధర్మరాజు, గంగాధర్, శంకర్, భూమయ్య, చల్ల లక్ష్మారెడ్డి, పురుషోత్తం రెడ్డి , బైరం హరికిరణ్, శ్రీధర్ రావు, పరంధాములు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా అరసనపల్లి వెంకటేశ్వరరావు నియామకం

**ఎలిగేడు, సూర్య**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా ఉపాధ్యక్షుడిగా సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరసనపల్లి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చింతకుంట విజయరమణా రావు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం గ్రామంలో ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వెంకటేశ్వరరావును అభినందించారు. ఆయన నియామకం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

# 49వ డివిజన్ లో ఘనంగా ఉగాది వేడుకలు.

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరపాలక సంస్థ 49 వ డివిజన్ కార్పొరేటర్ ఏన్నం లక్ష్మి ప్రకాష్ ఆధ్వర్యంలో ఉగాది పరాప నామ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ లక్ష్మి ప్రకాష్ మున్సిపల్ కార్మికులందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి , ఉగాది పచ్చడి, భక్షాలు, స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్మికులందరినీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లంబు సుధాకర్ రెడ్డి, ముదుగంటి ప్రవీణ్, గాదగొని రమేష్ గౌడ్, జవాన్ లక్ష్మయ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

